పర్యటన ఏర్పాట్లను, సభా ప్రాంగణాన్ని ఆమె సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కృపాలాణి మూలపేట, పైలాన్, హెలిప్యాడ్ స్థలాలను పరిశీలించి నౌపద బహిరంగ స్థలాన్ని పరిశీలించి మాట్లాడుతూ మూలపేట గ్రీన్‌పోర్టు శంకుస్థాపన చేస్తారని, తొలి దశలో రూ.4,361 కోట్లతో నిర్మాణం చేపడతారన్నారు. నాలుగు బెర్తుల నిర్మాణం చేస్తారని, దీని సామర్థ్యం 83.3 మిలియన్ టన్నులు ఉంటుందని తెలిపారు. మన రాష్ట్రంతో పాటు మధ్యప్రదేశ్, ఛత్తీష్‌గడ్, జార్ఖండ్, దక్షిణ ఒడిశాలకు పోర్టు నిర్మాణం కీలకం కానుందని చెప్పారు. దీని ద్వారా బొగ్గు, ఎరువులు, సున్నపురాయి, వంటనూనె, జీడి పిక్కలు దిగుమతి చేసుకోవచ్చన్నారు. ముడి ఇనుము, సిలికా, సోయామీల్, గ్రానైట్, జూట్, స్టీల్ ఎగుమతి చేయనున్నట్టు తెలిపారు. వలసల నివారణ ధ్యేయంగా ప్రభుత్వం పోర్టు నిర్మాణం చేపట్టనుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 25 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఈ పోర్టు నిర్మాణంతో పోర్టు సిటీగా శ్రీకాకుళం జిల్లాకు కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయన్నారు. పోర్టు ప్రాంతంలో 55 ఎకరాల్లో రూ.35 కోట్లతో 594 మందికి అధునాతన సౌకర్యాలతో ఆర్ అండ్ ఆర్ కాలనీని నిర్మాణం చేపడుతున్నట్టు చెప్పారు. అలాగే ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం వద్ద ఫిషింగ్ హార్బర్ కు 365 కోట్లతో నిర్మాణ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. ఈ హార్బర్ నిర్మాణం పూర్తయితే మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెరిగి స్థితిగతులు మారుతాయన్నారు. అలాగే హిరమండలంలోని దుర్భరా పురం నుంచి రూ.200 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న రిజర్వాయర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈమెతో పాటు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ కిల్లి రామ్మోహన్ ,ఎంపీపీ అప్పారావు, వైస్ ఎంపీపీ బీమరావు, సర్పంచులు పిలక, రవి, రామిరెడ్డి, సతీష్ బాబురావు, నారాయణ, శ్రీనివాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు కాపాడడంలో సిపిఆర్ కీలకం : పుష్పరాజ్

కుకునూరు పల్లి ఏప్రిల్ 17 (యదార్థవాది) రాష్ట్ర పోలీస్ రోడ్ సేఫ్టీ, జీవికె ఈ ఎమ్ఆర్ఐ ల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ల వారీగా సిపిఆర్ శిక్షణ సిపిఆర్ విధానాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం డిజిపి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల వారీగా శిక్షణ. ఏర్పాటు చేశారు. కుకునూరు పల్లి రోడ్డు ప్రమాదాలు, ప్రమాద ఘటనలతో ప్రాణాలు కాపాడడంలో సిపిఆర్ ప్రక్రియ చాలా కీలకంగా పని చేస్తుందని, ఈ విధానంపై పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని ఎస్సై పుష్ప రాజ్ అన్నారు. కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రాష్ట్ర రోడ్ సేఫ్టీ ఆర్.ఐ. వై.వి.ప్రతాప్, సి ఎమ్ ఆర్ ఐ ప్రతినిధి జావేద్ ఆధ్వర్యంలో సిపిఆర్ (కార్డియో పుల్మనరీ రిసిసిటేషన్) పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కమలాకర్ మాట్లాడుతూ అనుకోని సంఘటనలు, ప్రమాదాలు జరిగిన సమయంలో మనిషి గుండె స్తంభించినప్పుడు, ఊపిరి తిత్తులలో శ్వాస తీసుకోవడం సమస్యగా మారినప్పుడు వారి ప్రాణాలు కాపాడడం కోసం హృదయ, శ్వాసకోశ పునరుజ్జీవ చర్య చాలా కీలకంగా పని చేసి స్తంభించిన గుండె తిరిగి పని చేసే విధంగా సిపిఆర్ ఉపయోగపడుతుందని చెప్పారు. అయితే సిపిఆర్ ప్రక్రియ ఏ రకంగా చేయాలనే విషయంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం కోసం రాష్ట్ర రోడ్ సెఫ్టీ, జీవికె ఈఎంఆర్ఐ ల సంయుక్త ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రదానంగా కరెంట్ షాక్ తగిలినప్పుడు, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో అకస్మాత్తుగా స్పృహ కోల్పోయిన సమయంలో, శ్వాస సమస్యలు వచ్చి గుండె ఆగిపోయిన సందర్భాలలో సిపిఆర్ ప్రక్రియ ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ఇలాంటి సమయాలలో ఛాతీ మీద పలుమార్లు బలంగా నొక్కడం వల్ల ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని చెప్పారు. పోలీస్ సిబ్బంది అందరికి సిపిఆర్ ప్రక్రియ పట్ల పూర్తి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, తోగుట సిఐ. బి కమలాకర్ రాష్ట్ర రోడ్ సేఫ్టీ ఆర్.ఐ. వై.వి.ప్రతాప్, ఈఎంఆర్ఐ డాక్టర్ జావీద్ పాల్గొన్నారు.

పోలీసులంటే ప్రజల్లో విశ్వాసం పేరుగాలి

జిల్లా ఎస్పీ ఎం రమణ కుమార్

సంగారెడ్డి ఏప్రిల్ 17 (యదార్థవాది)జిల్లాల్లో పెండింగ్ లో ఉన్నా కేసులను సత్వర పరిష్కారం కోసం అధికారులందరు బాధ్యత యుతంగా కృషి చేయలని జిల్లా ఎస్పీ రమణ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంత్రి క్రైమ్ మీటింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరం చేసిన వ్యక్తికి న్యాయస్థానంలో శిక్ష పడినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయనీ తెలిపారు.ప్రజల్లో పోలీసులంటే ఆదరణ పెరుగుతోందనీ పేర్కొన్నారు. న్యారు.రౌడీలు, కేడీల సస్పెక్ట్ ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు.పెండింగ్ లో (అండర్ ఇన్వెస్టిగేషన్) ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి తెలుసుకొన్నారు. గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి అనే విషయాలను ఎస్పీ చేపట్టిన కేసుల్లో పురోగతి తన అనుభవపూర్వక సలహాలు సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ను త్వరితగతిన పూర్తి చేసి భాదితులకు అండగా నిలవాలని ఎస్.హెచ్.ఓ. లకు సూచించారు. స్మార్ట్ ఫోన్ ల వాడకం విపరీతంగా పేరుగున్న నేటి సమాజంలో సైబర్ నేరగాళ్ల ఆగడాలు రోజురోజుకీ మితిమీరి పోతున్నాయని, అందుకు ప్రధాన కారణం ప్రజలలో సైబర్ నేరాల గురించి అవగాహన లేమి, డబ్బులు ఫ్రీ గా వస్తాయని చెప్పగానే ఆశపడి అట్టి సైబర్ నెరగాళ్లకు ఓటిపి పాస్ వర్డులు చెప్పడం. ఎవరైనా గంజాయిని సాగు లేదా సరఫరా చేసినా, నిల్వ చేసినా అట్టి వ్యక్తులపై చట్టరిత్య తగు చర్య తీసుకోవాలని, రిపిటేడ్ అఫెండర్స్ పై పిడి యాక్ట్ లు నమోదు చేయాలన్నారు. రైతులు గంజాయి సాగు చేసినట్లైతే వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు రావని, అట్టి భూమిని సంబదిత తహశిల్దార్ కి అప్పగించడం జరుగుతుందన్నారు. నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ టి. ఉషా సంగారెడ్డి డి.ఎస్.పి రమేంద్రారెడ్డి, పటాన్చెరు డిఎస్పి భీమ్ రెడ్డి, జహీరాబాద్ డిఎస్పి రఘు, నారాయణఖేడ్ డిఎస్పి వెంకట్ రామ్ రెడ్డి, డి.సి.ఆర్.బి. డిఎస్పి, బాలాజీ, డి.సి.ఆర్.బి. ఇన్స్పెక్టర్ బి.రమేష్, యస్.బి ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, జిల్లా సిఐలు ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

పాత్రునివలస గ్రామంలో సీపీఐ ప్రచారం

శ్రీకాకుళం ఏప్రిల్ 17 (యదార్థవాది) మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించి,భారత దేశాన్ని కాపాడండి అంటూ సీపీఐ ప్రచార భేరి కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి పిలుపునిచ్చారు.శ్రీకాకుళం మండలం పాత్రునివలస గ్రామంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చైతన్య కార్యక్రమం నిర్వహించారు.స్వాతంత్ర్య ఆనంతరం రాజ్యాంగంలో కల్పించిన హక్కుల ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని అన్నారు.పంచ వర్ష ప్రణాళికలు అమలు చేసి అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించడం జరిగిందని అన్నారు.అరవై ఎని మిదేళ్ళు దేశ ప్రజలు రక్త మాంసాలు ధారబోసి సాధించిన ప్రభుత్వ ఆస్తులు,సంస్థలు మోడీ హయాంలో కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ప్రత్యేక హోదా,విభజన హామీల అమలు,వెనుక బడిన జిల్లాలకు అభివృద్ధికి నిధులు కేటాయింపు,పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి ఉత్తరాంధ్రకు నీటి పంపకాలు విషయంలో మోడీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు చేసి రిజర్వేషన్లు అమలు కాకుండా మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు.రానున్న ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు చ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోపి అధ్యక్ష,ఉపాధ్యక్షలు పాల పోలా రావు,బలగ రామారావు,డి.హెచ్.పి.ఎస్.నాయకులు ముడిదాన భాస్కరరావు,ఎస్.వరలక్ష్మీ, కారిగ్గి గురయ్య, ఏఐటియుసి నాయకులు పంచిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

గోల్కాక, ఏప్రిల్ 17 (యదార్థవాది):గోల్కాక చౌరస్తా నుండి హాలిడే ఇన్ హోటల్ వరకు చేపట్టిన వరద నీటి కాలువ (స్ట్రామ్ వాటర్ డ్రైన్) అభివృద్ధి పనులు నత్త నడకగా సాగుతుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇక్కడ జరుగుతున్న ఫైఓవర్ నిర్మాణ పనులను దృష్టిలో పెట్టుకొని నేషనల్ హైవే అథారిటీస్ వారు వరంగల్ జాతీయ రహదారికి ఒకవైపు వరద నీటి కాలువను అభివృద్ధి చేస్తున్నారు. గత రెండు నెలలుగా ప్రధాన రహదారిపై పనులు జరుగుతుండడంతో బస్సులు, భారీ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఈ పనుల్లో భాగంగా రోడ్డును సగం వరకు తవ్వడం వలన బస్సులు, భారీ వాహనాలు వెళ్లే సమయంలో అవి ఇరుక్కుపోయి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని స్థానిక ప్రజలు తెలిపారు. రాత్రి వేళలో ద్విచక్ర వాహనదారులు సైతం గోతుల్లో పడి గాయాల పాలవుతున్నారని వారు తెలిపారు. ఈ విషయాన్ని నేషనల్ హైవే అథారిటీస్ అధికారులు, కాంట్రాక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లిన వారు పనులను స్పీడ్ అప్ చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో నిత్యం ఇక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని , ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు సత్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మృతి చెందిన గొర్లకు పంచనామా

సాయం అందించిన సర్పంచ్ మహిపాల్ రెడ్డి

మనోహరాబాద్, ఏప్రిల్ 17 (యదార్థవాది)మనోహరాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర కేసీఆర్ సేవాదళం ప్రధాన కార్యదర్శి గ్రామ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి గ్రామానికి చెందిన నిమ్మల మల్లేష్ గొర్లు చనిపోవడంతో ఘటనా స్థలికి వెళ్లి పరిశీలన చేసి బాధితుని ఓదార్చారు. డాక్టర్ ద్వారా పంచనామా చేయించారు. అలాగే సర్పంచ్ మల్లేష్ కు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రాజారాం, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నరేష్, గౌడ్, జహంగీర్ యాదవ్, స్వామీ యాదవ్, పంచాయతీ కార్యదర్శి రూప గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది,

రెగ్యులర్ చేయకుంటే సమ్మె తప్పదు

కంగ్టి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల హెచ్చరిక

కంగ్టి ఏప్రిల్16(యదార్థవాది)మమ్మల్ని రెగ్యులర్ చేయకుంటే మహా సమ్మెకు దిగుతామని కంగ్టి మండల కార్యదర్శులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రొబేషన్ బ్రిం పూర్తి అయినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని కార్యదర్శులు అన్నారు.వెంటనే మా హక్కులు నెరవేర్చాలని ప్రభుత్వానికి వారు కోరారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

పనులకు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

బాగ్ అంబర్ పేట్, ఏప్రిల్ 17 (యదార్థవాది): బాగ్ అంబర్ పేట డివిజన్ లోని రోబి గల్లీలో 9 లక్షల 20 వేల రూపాయల నిధులతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సోమవారం స్థానిక కార్పొరేటర్ పద్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బస్తీలో పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

సర్వ మతాలకు సమ ప్రాధాన్యత

పటేల్ గూడలో చర్చి మసీదు దేవాలయం నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్ పూర్ ఏప్రిల్ 17(యదార్థవాది) దేవాలయం, చర్చి, మసీదు నిర్మాణాలకు శంకుస్థాపన చేసి 10 లక్షల రూపాయల చొప్పున 30 లక్షల రూపాయలు విరాళాలు ప్రకటించి పరమత సహనానికి మారుపేరుగా నిలిచారు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.అమీన్ పూర్ మండలం పటేల్ గూడ గ్రామ పరిధిలోని బిహెచ్ఇఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీ,ఇందిరమ్మ కాలనీలలో నూతనంగా నిర్మించ తలపెట్టిన పోచమ్మ దేవాలయం, మసీదు,చర్చి నిర్మాణ పనులకు ఆదివారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు రూపొందిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. పురాతన ఆలయాలను జీర్ణోద్ధారణ చేయడంతో పాటు నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ ఆర్థిక సహకారం అందిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు నూతన మసీదులు, ఆశిర్వానాలు, దర్గాలు, చర్చిలు నిర్మిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడంలో ప్రార్థన స్థలాలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, సర్పంచ్ నితీశాశ్రీకాంత్, ఉప సర్పంచ్ జానకి జ్ఞానేశ్వర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రెడ్డి చే ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ZPTC బద్ధం రవి ఎంపీపీ శివలింగ్ శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు ఏలీయా డీసీసీబీ డైరెక్టర్ మోత్కూ భూమన్న ఉపాధ్యక్షులు దాడివే నవీన్ సంఘ డైరెక్టర్లు MRO బావయ్య గ్రామ సర్పంచ్ ధరణి ఆనంద్ ఉప సర్పంచ్ చొక్కాయి గంగారెడ్డి మరియు ఎంపీటీసీలు రాజపాల్, గరిసే శరణ్య శాస్త్రి అసిస్టెంట్ రిజిస్టర్ మోరపాక శ్రీనివాస్ గారు AEO శ్రీలత మరియు గ్రామ రైతులు సంఘ సెక్రటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర A గ్రేడ్ రకం 2060/- B గ్రేడ్ రకం 2040/- పొందగలరని తెలిపారు. దళరులకు తక్కువ ధరకి అమ్ముకోవద్దని తగు సూచనలు చేశారు.

వంట వార్పు కార్యక్రమం నిర్వహించిన మాల సంఘము

మోర్తాడ్, ఏప్రిల్17 (యదార్థవాది): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో వంట వార్పు కార్యక్రమం మాల సంఘ సభ్యులు నిర్వహించారు. ఇటీవలే మాల మాదిగ కులాల మధ్య జరిగిన ఘర్షణ అందరికీ తెలిసిన విషయమే ఇరుకులాలకు చెందిన ఏరియా కావడం వల్ల అక్కడ నిర్మించిన మహారాజుల కాలనీ బోర్డులు తీసివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్యక్రమంలో వంట వార్పు చేయడం జరిగినది. వారు మాట్లాడుతూ ఇన్ని ఏళ్లుగా కలిసి మెలిసి ఉన్న మా మధ్య గొడవలు రావడం విచారకరమని నిర్మించిన ఆ మహారాజుల కాలనీ బోర్డును వెంటనే తొలగించాలని కోరారు. మాల కుల సంఘానికి చెందిన కుటుంబ సభ్యులంతా ఈ వంట వార్పు కార్యక్రమం లో పాల్గొంటున్నామని తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు.

కారు టైర్లు పేలడంతో రోడ్డు ప్రమాదం

ఆర్మూర్, ఏప్రిల్17 (యదార్థవాది) : చెందిన ప్రతాప్ మారుతి ఆల్టో కార్ లో సోమవారం మధ్యాహ్నం ఆర్మూర్ నుండి నిజాంబాద్ వెళ్తున్న ప్రతాప్ కారు ముందు టైరు పేలడంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నాడు. కారు నడుపుతున్న ప్రతాప్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి స్థానికులు చేరుకొని తీవ్ర గాయాలైన వారిని అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో పాటు ప్రతాప్ మార్గ మధ్యలో మృతి చెందారని వైద్య సిబ్బంది తెలిపారు.కారు టైర్లు పేలడంతో ఆర్మూర్ మండలం మునిపల్లి వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ కార్యదర్శి భూసం ప్రతాప్ షిఫ్ట్ కారులో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు టైరు పేలడంతో పల్టీలు కొట్టి సైడ్ డివైడర్ ను ఢీ కొట్టింది. దీంతో భూసం ప్రతాప్‌కు తీవ్ర గాయలు కాగా, పరిస్థితి విషమంగా ఉంది. ఆర్మూర్ కు చెందిన మరో వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

ఎడపల్లి, ఏప్రిల్ 17 (యదార్థవాది) ఎడపల్లి మండల కేంద్రంలోని ఉమర్ గార్డెన్ లో ప్రభుత్వం మండల స్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసింది. ఈ ఇఫ్తార్ విందులో ఎంపీపీ కే.శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఆకులశ్రీనివాస్, ఎంపీటీసీ లు మనిషా రెడ్డి, జావిద్ బాబా, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు డి.శ్రీరామ్ బోధన్ ఎసిపి కే ఎం కిరణ్ కుమార్, బోధన రూరల్ సీఐ శ్రీనివాసరాజు, ఎస్సై పాండేరావు, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడులో సీఎంఆర్ చెక్కుల పంపిణీ

మోర్తాడ్, ఏప్రిల్17 (యదార్థవాది) మోర్తాడ్ మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 90 కళ్యాణ లక్ష్మి ఒకటి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో తల్లితండ్రులకు బారం కాకుండా సహాయం చేసినటు వంటి ముఖ్యమంత్రి కే సి ఆర్ కి, మరియు మన బాల్కొండ ముద్దు బిడ్డ నా దైవ సామానులు గురువు శ్రీ గౌరవ మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి కి మా గ్రామము తరుపున, నా తరుపున నీకు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలపడం జరిగింది. మోర్తాడ్ ఎంపీపీ శివలింగ్ శ్రీనివాస్, జెడ్పీటీసీ రవి, పార్టీ అధ్యక్షుడు కల్లెడ ఏలీయ, మోర్తాడ్ సర్పంచ్ ధరణి ఆనంద్, సొసైటీ చైర్మన్ కళ్లెం అశోక్, తిమ్మాపూర్ సర్పంచ్, ధర్మోరా సర్పంచ్ మండల రాజేశ్వర్, కో ఆప్షన్ నెంబర్ ఇంతయాజ్, తహశీల్దారు బావయ్య,ఎంపీటీసీ అశోక్,వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీ లు పాల్గొనడం జరిగింది.

మాట్లాడుతూ కర్ణాటకలోని బీదర్ కు చెందిన 67 ఏళ్ల "షా రషీద్ అహ్మద్ క్వాద్రి బిఫ్రీ హస్తకళ నిపుణునికి పద్మశ్రీ అవార్డును ఇవ్వడాన్ని బిజెపి మరియు మైనార్టీ మోర్చా నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలియజేస్తూ. ఇతను కర్ణాటక రాష్ట్ర శిల్ప గురు అవార్డును, రాజ్యోత్సవ అవార్డును పొందడమే కాకుండా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల వివిధ హస్త కళాకారుల శిక్షణ కార్యక్రమాలకు శిక్షడుగా పనిచేశారని. పద్మశ్రీ అవార్డు పొందిన తర్వాత అహ్మద్ క్వాద్రి మాట్లాడుతూ ఈ గౌరవాన్ని తానెన్నడు ఊహించలేదని. ఈరోజు మా తండ్రి బతికుంటే నాకన్నా ఎక్కువ సంతోషపడేవాడని, గర్వపడేవాడని. గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అవార్డును తనకి ఇస్తుందని ఎంతో ఆశించానని. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడ్డ తర్వాత ఇక ఈ పురస్కారం నాకు రాదని భావించి చివరికి ఈ అవార్డు కోసం నేను ప్రభుత్వానికి దరఖాస్తు సైతం చేసుకోలేదని. కానీ ప్రధాని మోడీ ఈ అవార్డునివ్వడం నా ఆలోచనలను

ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఎడపల్లి, ఏప్రిల్ 17 (యదార్థవాది) ఎడపల్లి మండల కేంద్రంలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజిత యాదవ్ ప్రారంభించారు. ఎడపల్లి మండల కేంద్రంలో సింగిల్ విండో తో పాటు ప్రతియట ఐకెపి ఆధ్వర్యంలో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2060 రూపాయలు,బి గ్రేడ్ రకం ధాన్యానికి 2040 చెల్లిస్తున్నారని, అన్నారు. కావున రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని ఆమె కోరారు.కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి 10 రోజుల్లో గా ప్రభుత్వ నుండి బిల్లుల చెల్లింపు జరుగుతుందని కావున ప్రతి రైతు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి షేక్ జావిద్ బాబా, ఐకెపి ఎపిఎం సాయిలు మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు. మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కూరేళ్ల శ్రీధర్ ప్రారంభించారు. మంగల్ పాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బట్టు హనుమాన్లు ప్రారంభించారు. ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీటీసీ బద్దోల్ల పద్మ ప్రారంభించారు.

ఎర్రంపాలెంలో... హిందూ సద్భావనా సదస్సు

గోకవరం ఏప్రిల్ 17 (యదార్థవాది) గోకవరం మండలం రంప ఎర్రంపాలెంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ సద్భావన సదస్సు జరిగింది. గ్రామ పెద్దలు విశ్వహిందూ పరిషత్ సీనియర్ నాయకులు దేవలంక నారాయణ మూర్తి భారత మాత చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్ మోహన కృష్ణ మాట్లాడుతూ హిందూ సమాజం కులాల అడ్డుగోడలను తొలగించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సర్వ మానవ సౌభ్రాతృత్వమే సనాతన ధర్మానికి మూల స్తంభం అని అణగారిన వెనుకబడిన వర్గాలను అక్కున చేర్చుకునే సనాతన హిందూ ధర్మాన్ని బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ కంద కార్యవాహ ఎస్ వి ఎన్ ప్రసాద్, రవీంద్ర, విశ్వహిందూ పరిషత్ రాజమండ్రి జిల్లా ప్రచార ప్రముఖు ఉంగరాల అధివిష్ణు విహెచ్చి రాజమండ్రి జిల్లా అధ్యక్షులు సత్తి గోవింద రెడ్డి, రాజమండ్రి జిల్లా సత్సంగ ప్రముఖు కొరవటి సత్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు మాస్టారు, ఉప సర్పంచ్ దాకారపు ధర్మరాజు, మాజీ సర్పంచ్ కర్రీ శివరామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ పాటి తాతిలు, బువ్వాడ గౌరీ శంకర్ దేవలంక పెద్ద కాపు బాలిక రమణ సత్యవరపు వెంకటరత్న గుప్తా పెరవలి బాబురావు కసిరెడ్డి వీరభద్ర రావు పోలార్పు పొందవులు కత్తుల వెంకటేశులు గుర్తి పొందవులు సత్యం శివరామకృష్ణ సత్యవరపు రామారావు నరుకుల శ్రీను నరుకుల చిట్టిబాబు శీలం దాసు నూకరాజు గంటా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడలో అభివృద్ధి పనులు ప్రారంభం

నారాయణపేట ఏప్రిల్ 17(యదార్థవాది) నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని కిష్టాపూర్ గ్రామ పంచాయతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్, గ్రామ పంచాయతీ భవన శంకుస్థాపన, గ్రంథాలయం, రు. 28 లక్షలతో నిర్మిస్తున్న కాజ్ వే నిర్మాణ పనులకు శంకుస్థాపన, మన ఊరు- మన బడి క్రింద చేపట్టిన పనుల ప్రారంభోత్సవం , రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న దళితులకు మూడు ఎకరాల భూముల లబ్ధిదారులకు పట్టా పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, నారాయణపేట శాసన సభ్యులు యస్ రాజేంద రెడ్డి, ఎంపి మన్నే శ్రీనివాస్ రెడ్డి, జెడ్పి చైర్పర్సన్ వనజమ్మ తో కలిసి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం 2014 లో వచ్చిన తరువాత దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి ని అందించడం జరిగిందను, ఎంపిక చేసిన దళితులకు సోమవారం పట్టా పాస్ బుక్కులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి మన్నే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు అయినప్పటి నుండి గ్రామాలలో ఉండే ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా ఉండాలని ఉద్దేశ్యంతో పల్లెలను సిఎం అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. పల్లెలు పట్టణాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేటట్లు చర్యలు తీసుకుంటున్నారన్నారు. భారత దేశంలో ఎక్కడ లేని పథకాలు మన తెలంగాణ లో కేసీఆర్ ప్రవేశ పెట్టారన్నారు. దేశానికి ధాన్యం సరఫరా చేసే స్థాయికి తెలంగాణ చేరిందన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత పల్లెలు సైతం అభివృద్ధి చెందాయని అన్నారు. తెలంగాణ లోని ప్రతి దళితుడు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అన్నారు. కిష్టపూర్ గ్రామ పంచాయతీలో పలు అభిరుద్ధి కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్లే రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ వనజమ్మ, గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, విద్యాశాఖ అధికారి లియాఖాత్ అలీ, జెడ్పిటిసి విమల బాయి, మార్కెట్ కమిటీ జ్యోతి, ఎంపిపి , తహసీల్దార్ నాగలక్ష్మీ, యంపీడిఓ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

లౌకిక శక్తుల ఐక్యతే లక్ష్యం

నియంతగా వ్యవహరిస్తున్న మోడీ

సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం

మధిర, ఏప్రిల్ 17 (యదార్థవాది) మోడీ పాలనా కాలంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయని సంపద కొద్ది మంది చేతుల్లో పొగుబడుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు.99 శాతం దేశ సంపద ఒక శాతం సంపన్న వర్గాల చేతిలో కేంద్రీకృతమైందని ఆయన తెలిపారు.ప్రజాపోరు యాత్రలో భాగంగా సోమవారం మధిరలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ మోడీ కేవలం సంపన్నుల కోసమే పరిపాలన చేస్తున్నారని భూ,జల,వాయు మార్గాలను అదానీకి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయలు రాయితీలు ప్రకటిస్తున్న మోడీ వ్యవసాయ రంగానికి చిల్లిగవ్వ ఇవ్వక పోగా ఉన్న రాయితీలను రద్దు చేశారన్నారు. లౌకిక శక్తుల ఐక్యతే లక్ష్యం: లింగాల లౌకిక ప్రజాస్వామ్య శక్తుల ఐక్యతే ధ్యేయంగా బిఆర్ఎస్ పని చేస్తుందని వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత దేశానికి ప్రత్యామ్నాయం కానుందని జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజు తెలిపారు. ప్రజా పోరు యాత్రకు సంఘీభావం తెలిపిన కమల్ రాజు యాత్రకు నేతృత్వంవహిస్తున్న బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, యర్రా బాబులను పూలమాలలు, శాలువలతో సత్కరించారు. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు,సిద్దినేని కర్ణకుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు,మందడపు రాణి,బెజవాడ రవిబాబు, చావా మురళీకృష్ణ,మదుపల్లి లక్ష్మణ్,బిఆర్ఎస్ నాయకులు చిత్తూరు నాగేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు,పల్లబోతు వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు ఫణింద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆటోలో నుండి పడి యువతి మృతి

ఎడపల్లి, ఏప్రిల్17 (యదార్థవాది) : ఎడపల్లి మండలంలోని జానకంపేట అశోక్ సాగర్ సమీపంలో ఓ యువతి ఆటో నుండి పడగా తల పగిలి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నవీపేట్ మండల కేంద్రానికి చెందిన పోచమ్మల మైసమ్మ (16) అనే యువతి నిజామాబాద్ వెళ్లడానికి జానకంపేటలో కూరగాయల లోడుతో వెళ్తున్న ఆటోని ఎక్కారు.ఆటో వెనుక భాగంలో కూరగాయల లోడు అధికంగా ఉండడంతో ఆటో డ్రైవర్ మైసమ్మ తో పాటు మరో మహిళను డ్రైవర్ సీటు పక్కనకూర్చోబెట్టుకున్నారు. ఈ క్రమంలో ఆటో అశోక్ సాగర్ వద్దకు రాగానే ఆటో డ్రైవర్ స్పీడును తగ్గించకుండానే ఆటో బ్రేక్ వేశాడు. దీంతో డ్రైవర్ పక్కన అజాగ్రత్తగా కూర్చున్న మౌనిక అకస్మాత్తుగా కింద పడిపోయింది. దీంతో మైసమ్మ తల పగిలి తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందింది. ఇది గమనించిన ఆటో డ్రైవర్ అక్కడి నుండి ఆటో తో సహా పరారయ్యాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొన్న ఆరవ టౌన్ ఎస్సై సాయి కుమార్ గౌడ్ మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని మైసమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మైసమ్మ మృతికి కారణమైన ఆటోను గుర్తించడానికి ఎస్సై సాయి కుమార్ గౌడ్ జానకపేట గ్రామంలో సిసిటీవీ ఫుటేజీలను పరిశీలించారు.

వికలాంగుల సమస్యలపై వినతి పత్రం

మల్కాజ్గిరి, ఏప్రిల్ 17 (యదార్థవాది) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగులకు లాటరీ పద్ధతి వద్దు ఐదు శాతం ముద్దు అంటూ జీవో ప్రకారం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని మల్కాజ్గిరి జిహెచ్ఎంసి కార్యాలయం నుండి సుమారు వందమంది వికలాంగులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బయలు దేరారు. అక్కడ కలెక్టర్ అందుబాటులో లేనందున డి.ఆర్.ఓ లింగ నాయక్ కు వికలాంగుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఎక్కడైనా వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని వారు కోరారు. ఈ వినతి పత్రం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్. వినయ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ కేశపగ రామ్ చందర్ మాదిగ ఆధ్వర్యంలో వినతి పత్రంను అందజేశారు. అదేవిధంగా దివ్యాంగులకు ప్రభుత్వం ఇస్తున్న మోటార్ వాహనం చైకల్యత్వ శాతం ప్రకారం 75 నుండి 100 శాతం ఉన్నవారికి ఆ ప్రకారం దివ్యాంగులుగా గుర్తించి, మోటార్ వాహనాలను మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రామకుమార్ రాజారామాన్ మల్లేష్,నాగమణి,లక్ష్మీ ,విశ్వనాథం షేక్ రహీముద్దున్, హజీరా బేగం షాకిర బేగం నాగయ్య హజరత్ రెడ్డి గోపన్న విజయలక్ష్మి, శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

సమయానికి రాని ఫైర్ ఇంజన్లు

నర్సాపూర్ క్రాస్ రోడ్ లో భారీ అగ్ని ప్రమాదం

తూప్రాన్ ఏప్రిల్ 17 (యదార్థవాది) తూప్రాన్ మున్సిపల్ నర్సాపూర్ చౌరస్తా సమీపంలోని బిన్నీ రైస్ మిల్ వెనక భాగంలో ఉన్న స్ట్రాప్ దుకాణం ప్రమాదవశాత్తు భారీ అగ్రి ప్రమాదానికి గురైంది. పరిసర ప్రాంతాల వారికి ప్రమాదం జరిగే అవకాశాల ఉన్నందున ప్రాంత ప్రజలు ఐకీట్లతో, ట్రాక్టర్ ద్వారా నీళ్లు చల్లుతూ ప్రమాదాన్ని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. మున్సిపల్ లోని అంజనేయులు స్ట్రాప్ దుకాణంలో నుండి మంటలు చెలరేగడం గమనించిన ప్రజలు అక్కడికి చేరుకొని గమనిస్తూ వీస్తూ పోయారు. అగ్నిమాపక ఇంజను సరైన సమయంలో రాలేక పోవడంతో విపరీతంగా ఆస్తి నష్టం వాటిల్లింది. సమీప ప్రజలు బకెట్ల ద్వారా ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. కానీ మంటలు భారీగా చెలరేగడంతో ప్రయత్నాలు విఫలమయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మంటల పరిస్థితిని గమనించి పంచనామా నిర్వహించి జరిగిన నష్టాన్ని పరిశీలన చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

హయత్ నగర్ ఏప్రిల్ 17 (యదార్థవాది) వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధి సుష్మా థియేటర్ సమీపంలో ఓ మృత దేహం లభించింది. థియేటర్ సమీపంలోని ఆటో అడ్డా వద్ద నక్క యాదగిరి అనే ఆటో డ్రైవర్ ఈ మృత దేహాన్ని గమనించినట్లు తెలిపిన పోలీసులు. పరిసరాల్లోని పలువురిని విచారించిన ఆటో డ్రైవర్. మానిన దుస్తుల్లో ఉన్న సదరు వ్యక్తి 65 ఏళ్ళ వయసులో ఉన్న యాచకుడని అతన గ్రహించి పోలీసులకు రాత పూర్వకంగా తెలిపాడు. శవాన్ని పరిశీలించి గుర్తు తెలియని యాచకుడని అనార్గ్యంతో మరణించి ఉండవచ్చని తెలిపిన ఎస్సై రవి. కేసు నమోదు చేసి విచారణ మొదలు పెట్టామన్న వనస్థలిపురం స్టేషన్ హౌస్ అధికారి జలంధర్ రెడ్డి.

ముదిరాజ్ కాలనీలో ఇఫ్తార్ విందు

పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి

హయత్ నగర్ ఏప్రిల్ 17 (యదార్థవాది) హయత్ నగర్ సామాజిక సుహృద్భావాన్ని అందరూ కలిసికట్టుగా కాపాడుకోవాలని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే ఎం.రాజ్ డీసీసీ బ్రెయిన్ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సూచించారు. సుహృద్భావాన మేము విధానానికి మతం అడ్డుగోడ కాదని గ్రహించాలని కోరారు. హయత్ నగర్ పరిధిలోని ముదిరాజ్ కాలనీలో మదీనా మసీదు నిర్మించిన ఇఫ్తార్ విందు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. పందల యేళ్లుగా తెలంగాణలో కొనసాగుతున్న మత సామరస్యాన్ని అందరం కలిసి కట్టుగా కాపాడు కోవాలని మత పెద్దలకు ఆయన విజ్ఞప్తి చేశారు. విందుకు హాజరైన కార్పొరేటర్ సబితమ్మ రెడ్డి మాట్లాడుతూ మతసామరస్యానికి హైదరాబాద్ నగరం ఓ ప్రతీక అని ఆ పరంపర్యాన్ని అందరం కాపాడు కోవాలని కోరారు. సామరస్య రక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని హయత్ నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. టీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి సాంబి నాయక్ నాయకులు ఎర్రవల్లి సత్యనారాయణ జంగర్తన్ టీజేపైనం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ పలువురు నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

కరీంనగర్ ఏప్రిల్ 17 (యదార్థవాది) కరీంనగర్ లోని శ్రీ సప్తగిరి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికలు సామవారం సప్తగిరి కాలనీలోని కోదండ రామాలయములో లయన్ పోరెడ్డి శ్రీహరి రెడ్డి అధ్యర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2023-24 సంవత్సరానికి అధ్యక్షుడిగా గడస కోటేష్ కుమార్, సెక్రటరీగా కంటే రామచందర్, ట్రెజరర్ గా గునుకుల నర్సనారాయణ రెడ్డి,ఉపాధ్యక్షుడిగా గోనె రాజ రెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సప్తగిరి లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

గణేష్ నగర్ లో కార్పొరేటర్ పర్యటన



రాజేంద్రనగర్ ఏప్రిల్ 17(యదార్థవాది) రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ కాలిడాన్ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పర్యటించి భాగర్ల భైరేజ్ సీసీ రోడ్డు సమస్యలను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రమణ సురేష్ శివ వాసు జెహెచ్ఎంసి జలమండలి ఎస్సి అధికారులు బస్తీ వాసులు పాల్గొనవరం జరిగింది.

రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

రామంతపూర్ ఏప్రిల్ 17 (యదార్థవాది) రామంతపూర్ డివిజన్ లోని వివేక్ నగర్ కాలనీ యాదయ్య హోటల్ నుండి మూసి కాలువ వరకు రూ.1.5 కోట్ల వ్యయంతో చేపట్టే స్టాం వాటర్ డ్రైన్, సిసి రోడ్డు పనులకు ఉప్పల్ శాసన సభ్యులు బేతి సుభాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రామంతపూర్ కార్పొరేటర్ శ్రీమతిలో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్లోని అన్ని ప్రాంతాల్లో అవసరమైన చోట పనులు చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అరుణకుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ నాగేందర్, ది ఈ నాగమణి, ఏఈ శ్వేత, టీజేపి నాయకులు అశోక్ రాజా, అరుణ,

అయినవోలు ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

దేవస్థాన నూతన చైర్మన్ గా ముజ్జగ జైపాల్ కురుమ

వర్ధన్నపేట ఏప్రిల్ 17 (యదార్థవాది) వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం లోని అయినవోలు మండలంలోని శ్రీ అయినవోలు మల్లికార్జున స్వామి మాజీ చైర్మన్ చేశాల సంపత్, చైర్మన్ సుందర్ రాజ్ ఒగ్గు రవి జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఉస్మాన్ అలీ హాజరయ్యారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ అయినవోలు మల్లికార్జున స్వామి పాలకమండలి కమిటీని సన్మానం చేసి అభినందించారు. నుండి అయినవోలు మల్లికార్జున స్వామి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఇబ్బంది ఖజ్యంది లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు మండలంలోని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఉపసర్పంచ్ కోఆప్షన్ సభ్యులు వార్డు సభ్యులు అనుబంధ సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఇతర ప్రజాప్రతినిధులు గ్రామాల పార్టీ అధ్యక్షులు రైతు సమన్వయ సమితి కన్వీనర్లు పార్టీ శ్రేణులు కురుమ బగ్గ కళాకారుల డోలు కళాకారుల ముత్యాలతో దప్పు వాయిస్తూ భక్తులను ఆకట్టుకున్నారు. కురుమ మహిళా కళాకారుల నెత్తిపై బోనంతో నృత్యాలు చేశారు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు గ్రామ యువకుల తోడు

కామారెడ్డి ఏప్రిల్ 17 (యదార్థవాది) కామారెడ్డి మండల పరిధిలోని వెంకటేయ్య తండా గ్రామంలో యువకులు ఒక గ్రూపుగా ఏర్పడి బాధిత కుటుంబాల తోడుగా మేము సైతం అంటూ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గ్రామంలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో బానోత్ భద్రు మృతి చెందడంతో వారి దిక్కసహరిది దీనుడు నేతలు, యువకులు మిగ నివాసులు అర్పించి, మృతుడి దశదినకర్మలకు యువకులు బాధిత కుటుంబ సభ్యులకు క్వింటా బియ్యంను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఏ ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించిన మేమున్నామంటూ భరోసా కల్పించి, కుటుంబ సభ్యులకు నమోయ సహకారాలు అందిస్తున్న యువకులకు తెలియజేశారు. ఇప్పటికే గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించరం జరిగింది, రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో గ్రామాభివృద్ధిలో పాలుపంచుకుంటూ గ్రామంలో బాధిత కుటుంబాలకు తోడుగా ఉండాలని యువకులకు సూచించారు. బియ్యం అందించిన గ్రామ యువకులకు బాధిత కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చారు మెంబర్ బానోత్ బాలునాయక్, బీజీసీస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి జర్పుల జగన్, గ్రామ పెద్దలు జర్పుల లాలు నాయక్, గుగులోతు

రిజర్వేషన్లకు ఎసరు పెడుతున్న మోడీ

బిజెపి ప్రభుత్వాలను ఓడగొట్టాలి
సీపీఐ ప్రచార భేరీలో నేతల పిలుపు

చిక్కడి ఏప్రిల్17 (యదార్థవాది) ప్రభుత్వ రంగ సంస్థలు,పరిశ్రమలను కారు చౌకగా ఆదాని, అంబానీలకు కట్టబెడుతూ రిజర్వేషన్లు ఇవ్వలు కాకుండా కుట్ర చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర గోపి పిలుపునిచ్చారు.సోమవారం నందిగాం మండలం సర్పిపురం గ్రామంలో ఉపాధి కూలీలతో ఏర్పాటు చేసిన సీపీఐ ప్రచార భేరి కార్యక్రమంలో అయన మాట్లాడారు.68 యేళ్ళ భారత దేశ ప్రజలు రక్త మాంసాలు దారలోసి కూడ బెట్టిన ప్రభుత్వ రంగ సంస్థలు,ఆస్తులను బహిరా జాతి సంస్థలకు కారు చౌకగా అమ్మివేస్తూ బీజేపీ మోడీ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అన్నారు.రాజ్యాంగ హక్కులను హరిస్తున్నారని అన్నారు.ప్రత్యేక హోదా,విశాఖ రైల్వే జోన్,నెనన బడిన జిల్లాలకు నిధులు కేటాయింప,ఉత్తరాంధ్రకు పోలవరం ప్రాజెక్టు నీటి పంపకాలు, విభజన హామీల అమలుకు బీజేపీ తిలోదకాలిచ్చి ఆంధ్రకు అన్యాయం చేస్తుందని అన్నారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొక,కర్షక,ఉద్యోగ,ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టి,రానున్న ఎన్నికల్లో మోడీ ప్రభుత్వాన్ని ప్రజా వైతన్యం ద్వారా ఓడించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పాల పోలా రావు,జిల్లా ఉపాధ్యక్షులు సాము హిర జ్యోరావు,ఉపాధి పోరు కూలీలు పాల్గొన్నారు.

జల్‌పల్లిలో ఇఫ్తార్ విందు

పండ్లు తినిపించి దీక్షను విరమింప చేయిస్తున్న మంత్రి సబితా రెడ్డి

పహాడీషరీఫ్ ఏప్రిల్ 17(యదార్థవాది) పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఉప వాసాలు ఉండి ఇఫ్తార్ విందులు నిర్వహిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారని అని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.జల్ పల్లిలో జల్ పల్లి మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముస్లిం ఉపవాస దీక్షల విరమణలో పాల్గొని,నారికి పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాసాలతో పేదల ఆకలి బాధలు తెలిసి మహమ్మద్ ప్రవక్త చూపిన దారిలో మంచి పనులు చేయటం ఎంతో గొప్ప విషయం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు,కులా లకు సమాన ప్రాధినిధ్యం ఇస్తున్నారని, దసరా సందర్భంగా ఏరీల పంపిణీ,క్రిస్మస్ సందర్భంగా కానుకలు,రంజాన్ కు తోఫా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మాజీ సర్పంచ్,రంగారెడ్డి జిల్లా సర్పంచ్ సంఘ అధ్యక్షులు, ప్రస్తుత కోఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి,జల్‌పల్లి మున్సిపాలిటీ రిజిస్టెంటేటివ్ వైస్ చైర్మన్ సయ్యద్ యూసఫ్ పటేల్, కౌన్సిలర్ మజర్ అలీ,సీపీ అచ్చిరెడ్డి, లక్ష్మీనారాయణ,జల్‌పల్లి మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు ఇక్బాల్ బిన్ అలీఫా,బీఆర్ఎస్ నాయకులు యంతాల జనార్ధన్,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్,దామోదర్ రెడ్డి,షేక్ అళ్ల,సాదిక్,బీసీ సెల్ అధ్యక్షులు ఉస్మామీరా నిరంజన్ నేత ,మైనార్టీ యూత్ నాయకులు హాస్పిన్,ఇంథిస్,



జలపల్లి మున్సిపాలిటీ సోషల్ మీడియా ఇంచార్జ్ కాటంగడ్డ వాసు బాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏప్రిల్ 20 నుండి ఇంటింటికి సిపిఐ :జంగయ్య

కాంట్రాక్టర్ ఏప్రిల్ 17(యదార్థవాది) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుండి 15 వరకు జరిగే మోడీ హటావో దేశ్ బచావో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాల మహేష జంగయ్య పిలుపు నిచ్చారు.సిపిఐ రాజేంద్రనగర్ నియోజకవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ జాతీయ సమితి సభ్యులు యాదగిరి పాల విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఐ ఇంటింటి కార్యక్రమాన్ని చేపట్టిందని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రతికూల విధానాలను ఎండగట్టడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి వ్యవసాయ భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పే కుట్రకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. పని ప్రదేశం దివాలా తీయించి అమ్ముకున్నారని ఎన్నికల హామీలను విభజన హామీలను అమలు చేయకుండా మోసం చేసిన నరేంద్ర మోడీని గద్దెదించడమే సిపిఐ లక్ష్యమని ఖ్యాన్సించారు. ఖుస్తకాల సర్పంచ్ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని శంషాబాద్ గండిపేట రాజేంద్రనగర్ మండలాల్లో ముస్లిపాలిటీలలో గ్రామాలలో ఏప్రిల్ 20 నుండి మే 15 వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. పాపుంలి పర్యాలు సయ్యద్ అక్బర్ ఎం.పిడోర్ ఎంఏ రియాజ్ శంకరయ్య సభగారి ఏం.బాబా రావు వసంతల్ల జైపాల్ రెడ్డి ఎన్.మల్లేష్ యాదగిరి సత్యనారాయణ తదిత రులు పాల్గొన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ కో -కన్వీనర్ గా వసంతల్ల జైపాల్ రెడ్డిని ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలయాకుల జంగయ్య తెలిపారు.

చిన్నంబావిలో రంజాన్ కానుకల పంపిణీ

చిన్నంబావి ఏప్రిల్ 17 (యదార్థవాది) వసుపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో గల తహశీల్దార్ కార్యాలయం నందు రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ముస్లిం సోదరులకు ప్రతి సంవత్సరం ఇచ్చే తోఫాను చిన్నంబావి మండల ఎంపిపి సోమేశ్వరమ్మ,జెడ్పిటిసి కేశిరెడ్డి వెంకట్రామమ్మలు ఎమ్మార్వో రూస్సీ నాయక్ మండల కో ఆప్షన్ ఖాజాబాషాలతో కలిసి మండల పరిధిలోని వివిధ గ్రామాల మజీద్ కమిటీ సభ్యులకు తోఫాను అందచేయడం జరిగింది.కార్యక్రమంలో కొప్పునూర్ ఉప సర్పంచ్ ఖనంద్ యాదవ్ ఆయా గ్రామాల మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి ఏప్రిల్ 17 (యదార్థవాది) శరదేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌సూర్ తెలంగాణ ముస్లిపాలిటీల పరిధిలో నూతనంగా ఏర్పాటు అయిన గేబిల్ కమ్యూనిటీలకు సైతం షెడ్‌ఎం రణ్ద్ ద్వారా రక్షిత మంచినీళ్లు అందించేందుకు చర్యలు చేపట్టాలని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులు. సోమవారం ఉపయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షెడ్‌ఎం రణ్ద్ ఎస్ జిఎం నారాయణ, డిఇఎం చంద్రశేఖర్,అమీన్‌సూర్ మున్సిపల్ కమిషనర్ నూతన, తెలంగాణ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రతి ఇంటికి రక్షిత మంచి నీరు అందించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ధయానికి అనుగుణంగా మనుల చేపట్టాలని కోరారు. ఇందుకు అనుగుణంగా రెండు మున్సిపాలిటీల పరిధిలో భారీ రిజర్వాయర్లు నిర్మిస్తున్నామని తెలిపారు.గేబిల్ కమ్యూనిటీలతోపాటు సూతన కాలనీలకు సైతం రక్షిత మంచినీరు అందించాలని కోరారు.వీటితో పాటు ఇప్పటికే నరవాల అవుతున్న మంచి నీటి కనెక్షన్ లనందించిని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

రామచంద్రపురంలో ఇఫ్తార్ విందు

హాజరైన మాజీ ఉప ముఖ్యమంత్రి రామోదర రాజనర్సింహ

రామచంద్రపురం ఏప్రిల్ 17 (యదార్థవాది) రామచంద్రపురం పట్టణ పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్. ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. హిందూ ముస్లిం సోదర భావానికి ప్రతీకైన పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు,మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు,ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మెన్ దామోదర రాజనరసింహా పరియు పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తో పాటు కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసారు.అనంతరం సృయంగా ముస్లిం సోదరులకు ఖోజనం వడ్డించి,కలిసి ఖోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ ఫైనెన్షియల్ కార్పొరేషన్ చైర్మన్ షబ్బీర్ పాష్రామెంటరీ ఇంచార్జ్ గాలి అనిల్ కుమార్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, పటాన్ చెరు నియోజకవర్గ ముస్లిం సోదరులు,కాంగ్రెస్ పార్టీ మండల్ ఫైనెన్షియల్,టౌన్ ఫైనెన్షియల్ నాయకులు,యూత్ కాంగ్రెస్ సభ్యులు, కార్యకర్తలు,కె ఎసి జి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

జైస్వాల్ గార్డెన్ లో కార్పొరేటర్ దూసరి పాదయాత్ర

గోల్కొండ ఏప్రిల్ 17(యదార్థవాది) గోల్కొండ డివిజన్ లోని జైస్వాల్ గార్డెన్ లో కార్పొరేటర్ దూసరి భాచమ్మ శ్రీనివాస్ గౌడ్ పాదయాత్ర నిర్వహించి బస్తీలో ఉన్న సమస్యలను కమిటీ సభ్యులు,స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ధైనేజీ మానవల్లీ కు చదుమతులు, క్లీన్ అండ్ గ్రీన్, స్ట్రీట్ లైట్స్ , మంచినీటి లో ప్రెషర్ తరిగర సమస్యల ను స్థానిక ప్రజలు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. పాదయాత్ర ద్వారా గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రవీణ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ మనోహర్, మలేరియా డిస్పెన్సరీ ఫార్మసిస్ట్, వాటర్ మేనేజర్ రోహిత్, జైస్వాల్ గార్డెన్ కమిటీ సభ్యులు రామా గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, వెంకటేష్ గౌడ్, రమేష్ గౌడ్, యాదవ రెడ్డి, ప్రసన్నకుమార్, ఉమేష్, శ్రీనివాస్, స్వామి గౌడ్, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.